క్లుప్తంగా

బీఆర్‌ఎస్ ప్రచార రథం తనిఖీ



తనిఖీ చేస్తున్న ఎన్నికల అధికారులు

కోరుట్ల రూరల్: బీఆర్‌ఎస్ ప్రచార రథాన్ని ఎన్నికల అధికారులు గురువారం తనిఖీ చేశారు. మండలంలోని పైడిమడుగు గ్రామంలో ఎన్నికల ప్రచారం కోసం వెళ్లిన ప్రచార రథాన్ని అధికారులు తనిఖీ చేశారు. అనుమతి పత్రాలను పరిశీలించి వీడియో చిత్రీకరించారు. అనంతరం యథావిధిగా గ్రామంలో ప్రచారం నిర్వహించింది.

కార్యవర్గం ఎన్నిక



ఆత్మారాం

మల్లాపూర్ : ట్రస్మా మండల అధ్యక్షుడిగా అల్వాల ఆత్మారాం (శ్రీ శారద విద్యాలయం- రాఘవపేట)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ట్రస్మా రాష్ట్ర కమిటీ సభ్యుడు, స్టేట్ ఈసీ మెంబర్ సింగారపు అశోక్ తెలిపారు. గురువారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ట్రస్మా నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా తోట రవీందర్ (శ్రీ సరస్వతి విద్యాలయం – మల్లాపూర్), కోశాధికారిగా మిట్టపెల్లి మహేశ్ రెడ్డి (ఆదర్శ విద్యాయలం- సాతారం)ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు. ట్రస్మా సభ్యులు చిట్యాల శ్రీధర్, గోపి, సీబీ అనిల్‌సింగ్, రాజేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన బీఆర్‌ఎస్ శ్రేణులు



సభకు తరలుతున్న నాయకులు, మహిళలు

పెగడపల్లి: ధర్మపురిలో గురువారం నిర్వహించిన సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభకు పెగడపల్లి నుంచి బీఆర్‌ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. మండలంలోని 23 గ్రామాల నుంచి సుమారు 6వేల మంది కార్యకర్తలను తరలించినట్లు బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి బండివెంకన్న తెలిపారు.

ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేయాలి

ఇబ్రహీంపట్నం: కోరుట్లలో శుక్రవారం నిర్వహించే సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని ఎంపీపీ జాజాల భీమేశ్వరి గురువారం తెలిపారు. మండలం నుంచి 137 బస్సులను కేటాయించగా గ్రామాలవారీగా బస్సులు కేటాయిస్తున్నామని, పెద్దఎత్తున గ్రామస్తులు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



జగిత్యాల: దీపావళి పండుగను పురస్కరించుకొని జగిత్యాలలోని సిరి డ్రెస్సెస్ యాజమాన్యం టీఆర్‌నగర్‌లోని ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు రూ.20 వేల విలువ గల దుస్తులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యార్థులకు సామాజిక సేవ చేయాలనే ఉద్దేశంతో దుస్తులు పంపిణీ చేసినట్లు తెలిపారు. కార్యక్రమంలో హెచ్‌ఎం గంగాధర్, ఆనందరెడ్డి, సంధ్య, శారద, తదితరులు పాల్గొన్నారు.

కరపత్రాలు ఆవిష్కరణ



మేడిపల్లి: కరీంనగర్ అంబేడ్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించే ప్రజాగర్జన సభకు తరలిరావాలని గురువారం భీమారం మండల కేంద్రంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కరపత్రాలు ఆవిష్కరించారు. కార్యక్రమంలో దీపక్, చెక్కపెల్లి రఘు, పల్లి అర్జున్, శంకర్, కోటగిరి లింగగౌడ్, ఎండీ రాజబోస్, రాములు, బాబు, శంకర్, నారాయణ, సంకపాక అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

రేపు హుండీ లెక్కింపు

రాయికల్: పట్టణంలోని ఆంజనేయస్వామి ఆలయ హుండీని ఈనెల 4న మధ్యాహ్నం 2 గంటలకు లెక్కించనున్నట్లు కార్య నిర్వహణాధికారి విక్రమ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

వేతనాల కోసం భిక్షాటన

- పారిశుధ్య కార్మికుల వినూత్న నిరసన
- నాలుగు నెలలుగా అందని వేతనాలు



రాయికల్‌లో భిక్షాటన చేస్తూ నిరసన తెలుపుతున్న పారిశుధ్య కార్మికులు

రాయికల్: మున్సిపాలిటీ పరిధిలో పనిచేస్తున్న దినసరి పారిశుధ్య కార్మికులకు నాలుగు నెలలుగా వేతనాలు అందించకపోవడంతో గురువారం పట్టణంలో భిక్షాటన చేస్తూ నిరసన తెలిపారు. మున్సిపాలిటీలో రోజూ పారిశుధ్య నిర్వహణ కోసం గతంలో 21 మంది రెగ్యులర్ కార్మికులుండగా మరో 19 మందిని దినసరి పారిశుధ్య కార్మికులుగా విధుల్లోకి తీసుకున్నారు. ఒక్కొకరికీ నెలకు రూ.10వేల చొప్పున వేతనాలు అందిస్తున్నారు. కాగా వీరికి జూలై నుంచి అక్టోబర్ నెల వరకు వేతనాలు అందకపోవడంతో ఇబ్బందులు పడుతున్నామని కార్మికులు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపల్ కమిషనర్ సంతోష్‌కుమార్ ఇటీవల దసరా పండగ సందర్భంగా కేవలం నెల వేతనాన్ని మాత్రమే మంజూరు చేయించారు. కాగా, మిగతా వేతన డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ 19మంది దినసరి పారిశుధ్య కార్మికులు విధులు బహిష్కరించి పట్టణంలో భిక్షాటన చేయడంతో పలు పార్టీల నాయకులు మున్సిపల్ అధికారుల తీరుపై విమర్శలు చేస్తున్నారు.

పన్నులు వసూళ్లు కాకపోవడంతోనే..

మున్సిపాలిటీ పరిధిలో ఇంటిపన్ను, ట్రేడ్ లైసెన్స్, నీటిపన్ను వసూలు కాకపోవడంతోనే దినసరి కూలీలకు వేతనాలు చెల్లించడంలో జాప్యం ఎదురవుతోంది. రూ.1.12 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా, రూ.56 లక్షలు మాత్రమే వసూలు అయ్యాయి. ట్రేడ్ లైసెన్స్ రూ.6.93 లక్షలు ఉండగా, రూ.2.22 లక్షలు మాత్రమే వసూలయ్యాయి. నీటి పన్ను రూ.16 లక్షలకు గాను రూ.8 లక్షలు మాత్రమే వసూలయ్యాయని మున్సిపల్ అధికారులు పేర్కొన్నారు. 2022–23 సంవత్సరానికి గాను రూ.68.07 లక్షలు బకాయిలున్నాయి. పన్నులు వసూలైతేనే దినసరి పారిశుధ్య కార్మికులకు వేతనాలు అందిస్తామని అధికారులు తెలుపుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు, పాలకవర్గం స్పందించి దినసరి పారిశుధ్య కార్మికులకు వేతనాలు మంజూరయ్యేలా చూడాలని కోరుతున్నారు.

ప్రజలు సహకరించాలి



పట్టణంలో ఇంటిపన్ను, ట్రేడ్ లైసెన్స్, నీటిపన్నును పట్టణ ప్రజలు సకాలంలో చెల్లించి మున్సిపల్ అభివృద్ధికి సహకరించాలి. పన్నుల వసూళ్లలో జాప్యం వల్లే దినసరి కూలీలకు వేతనాలు అందించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. త్వరగా పన్నులు చెలించాలి.

– సంతోష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

ఓటుహక్కును వినియోగించుకోవాలి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

కోరుట్ల రూరల్: అర్హులైన ప్రతీ ఒక్కరూ ఓటుహక్కును వినియోగించుకోవాలని స్వీప్ జిల్లా నోడల్ అధికారి లక్ష్మీనారాయణ అన్నారు. మండలంలోని అయిలాపూర్‌లో మహిళా ఓటర్లకు ఓటుహక్కు వినియోగంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామంలో ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మాట్లాడుతూ ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా స్వచ్ఛందంగా ఓటు వేయాలన్నారు. సీవిజిల్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు. ఓటువేయడం ప్రతిఒక్కరి బాధ్యతగా భావించాలని సూచాంచారు. స్వీప్ సభ్యుడు శ్రీనివాస్, ఏపీఎం శంకర్, పంచాయితీ కార్యదర్శి, మహిళా సంఘాల సభ్యులు , తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లకు ఏర్పాట్లు పూర్తి

కోరుట్ల: కోరుట్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే ఎన్నికలకు నేటినుంచి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం కానుంది. గురువారం ఆర్డీవో, కోరుట్ల ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజేశ్వర్ విలేకరుల సమావేశంలో మాట్లాడారు. శుక్రవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు నామినేషన్లు స్వీకరణ ఉంటుందన్నారు. నవంబర్ 3నుంచి 10వ వరకు కోరుట్ల ఆర్డీవో కార్యాలయంలో నామినేషన్ల స్వీకరిస్తారని తెలిపారు. నామినేషన్ పత్రాలను సరిచేసుకునేందుకు ఇబ్రహీంపట్నం తహసీల్దార్ ప్రసాద్ అందుబాటులో ఉంటారని, ఫార్మ్ 26, అఫిడవిట్‌పై సలహాలు, సూచనలు అందిస్తారని తెలిపారు. ఆర్డీవో కార్యాలయం నుంచి 100 మీటర్ల వరకు 144 సెక్షన్ అమల్లో ఉంటుందని, ఓటర్ల వివరాలు తెలుసుకునేందుకు ఉదయం 9.30 నుంచి 11 వరకు, మధ్యాహ్నం 3 గంటలనుంచి 5 గంటల వరకు ఇద్దరు అధికారులు అందుబాటులో ఉంటారన్నారు. ఎన్నికల నియమావళిని అన్ని పార్టీల నాయకులు పాటించాలని పేర్కొన్నారు.

నేడు ప్రైవేట్ పాఠశాలలకు మధ్యాహ్నం పూట సెలవు

మెట్‌పల్లి: కోరుట్ల పట్టణంలో శుక్రవారం బీఆర్‌ఎస్ పార్టీ నిర్వహిస్తున్న ప్రజా ఆశీర్వాద సభకు సీఎం కేసీఆర్ హాజరవుతున్నారు. సభతో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తే అవకాశముండడంతో స్థానికంగా ప్రైవేట్ పాఠశాలల నిర్వాహకులు మధ్యాహ్నం పూట సెలవు ప్రకటించారు

అభివృద్ధిని చూసి ఓటేయ్యండి..



మల్యాలలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

మల్యాల: పదేళ్లలో రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన బీఆర్‌ఎస్‌కు ప్రజలు ఓటువేసి గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు కోరారు. గురువారం మల్యాలలో మాజీ మండల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్‌కు మద్దతుగా ఇంటింటా ఓట్లు అభ్యర్థిస్తూ ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మిట్టపల్లి సుదర్శన్, అల్లూరి రాజేశ్వర్ రెడ్డి, పాక్స్ చైర్మన్ ముత్యాల రాంలింగారెడ్డి, తాటిపాముల జగదీశ్వర్, యాగండ్ల సుమన్, బొల్లారపు నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యాన్ని దళారులకు విక్రయించొద్దు

మల్యాల: రైతులు ధాన్యాన్ని దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించి మద్దతు ధర పొందాలని జిల్లా సహకార శాఖ అధికారి సత్యనారాయణ అన్నారు. గురువారం మండలంలోని ముత్యంపేటలో మల్యాల ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమానికి బీఆర్‌ఎస్ కృషి



మల్లాపూర్‌లో ప్రచారం చేస్తున్న నాయకులు

మల్లాపూర్: ప్రజాసంక్షేమ కోసం మళ్లీ బీఆర్‌ఎస్‌నే గెలిపించాలని బీఆర్‌ఎస్వీ రాష్ట్ర నాయకుడు బదిన పెల్లి ప్రేమ్ అన్నారు. గురువారం మండలకేంద్రంలో బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్‌కు మద్దతుగా ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం చేపట్టిన అభివృది, పనులతో పాటు అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమన్నారు. ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు తనయుడు బీఆర్‌ఎస్ అభ్యర్థి డాక్టర్ సంజయ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు దామెర నర్సయ్య, తాండ్ర్యాల నరేశ్, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు మంచి ఉద్యోగాలు సాధించాలి

- జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్



మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ అధికారి

ఇబ్రహీంపట్నం: విద్యార్థులు శిక్షణ పొంది మంచి ఉద్యోగాలు సాధించాలని జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ అన్నారు. గురువారం మండలంలోని అమ్మక్కపేట శివారులో టాటాస్ట్రైవ్ శిక్షణ కేంద్రంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భగా ఆయన మాట్లడుతూ స్కిల్ డెవలప్‌మెంట్ టెక్నిక్ నేర్చుకోవాలన్నారు. పోషకాలు, అంగన్‌వాడీ సేవలు, పిల్లల ఆరోగ్యంపై దృష్టి, సుకన్య సమృద్ధి యోజన, బాల్య వివాహాలతో కలిగే అనర్థాలపై వివరించారు. కార్యక్రమంలో సీడీపీవో తిరుమల దేవి, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ శోభ, లావణ్య, సఖి లీగల్ అడ్వైజర్ కొండయ్య, డిస్ట్రిక్ట్ మిషన్ కో ఆర్డినేటర్ ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రం పరిశీలన

మెట్‌పల్లిరూరల్: మెట్‌పల్లి మండలం వెల్లుల గ్రామంలో పోలింగ్ కేంద్రాన్ని జిల్లా సంక్షేమ అధికారి భాస్కర్ పరిశీలించి వసతులపై ఆరాతీశారు. తాగునీటి సదుపాయం, వికలాంగుల కోసం ర్యాంపులు, టాయిలెట్లతో పాటు తదితర వివరాలను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఓటింగ్‌కు వచ్చేవారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలన్నారు.

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి



ఇంటింటి సర్వే చేస్తున్న వైద్యసిబ్బంది

మల్లాపూర్ : సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని పీహెచ్‌సీ మెడికల్ అధికారి డాక్టర్ వాహిని అన్నారు. గురువారం మండలంలోని చిట్టాపూర్‌లో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఫీవర్ సర్వేను ఆమె పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రామాల్లో సీజనల్ వ్యాధుల నియంత్రణకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. ప్రజలు ఆరోగ్య సూత్రాలను తప్పనిసరిగా పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. దోమల నివారణకు స్ప్రే చేయించాలన్నారు. డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధుల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అనంతరం సిబ్బంది సర్వే వివరాలను గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో పీహెచ్‌సీ సీహెచ్‌వో రామ్మోహన్‌రావు, హెల్త్ సూపర్‌వైజర్లు ఇందిర, శ్రీనివాస్, ఏఎన్‌ఎం పద్మ, సామాజిక కార్యకర్త విష్ణువర్ధన్ రాజు, నాయకులు కొండ గణేశ్, దువ్వ నవీన్, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

కళాబృందం ప్రచారం

ఇబ్రహీంపట్నం: మండలకేంద్రంలో కోరుట్ల బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్‌ను గెలిపించాలని కోరుతూ గురువారం సిరిసిల్లకు చెందిన సుమన్ కళాబృందం సభ్యులు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో కళాబృందం సభ్యులు సుమన్, రాజు, స్వామి, శ్రీకాంత్, గణేశ్, రవి, పూజ, స్నేహ, ప్రత్యూష పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో చేరిక



పార్టీలో చేరినవారితో కల్వకుంట్ల సంజయ్

ఇబ్రహీంపట్నం: మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీ నాయకులు గురువారం బీఆర్‌ఎస్ కోరుట్ల ఎమ్మెల్యే అభ్యర్థి కల్వకుంట్ల సంజయ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సర్పంచ్ లింగంపెల్లి గంగాధర్, మాల సంఘం సభ్యులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌ను మరోసారి ఆదరించండి



దుంపేటలో చల్మెడ లక్ష్మీ నరసింహరావుకు మద్దతు తెలుపుతున్న బీఆర్‌ఎస్ నాయకులు

జంగ్ తెలంగాణ

కథలాపూర్: గ్రామాలను అభివృద్ధి చేసే పార్టీలను ఎన్నికల్లో ప్రజలు ఆదరించాలని మార్క్‌ఫెడ్ మాజీ చైర్మన్ లోక బాపురెడ్డి కోరారు. గురువారం మండలంలోని దుంపేట, భూషణరావుపేట, కథలా పూర్‌లో బీఆర్‌ఎస్ వేములవాడ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహరావుకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు. మరోసారి బీఆర్‌ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు గడీల గంగప్రసాద్, ఏఎంసీ మాజీ చైర్మన్ నాగేశ్వర్‌రావు, ఎంపీటీసీ ఆంజనేయులు, మల్యాల రమేశ్, ఏఎంసీ డైరెక్టర్లు జెల్ల వేణుగోపాల్, కొత్తపెల్లి శ్రీనివాస్, కల్లెడ శంకర్, రామకృష్ణ, తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

మేడిపల్లి : మండలంలోని మాచాపూర్ యాదవ సంఘం సభ్యులు చల్మెడ లక్ష్మీనర్సింహా రావుకు మద్దతు ప్రకటిస్తూ తీర్మానం చేశారు. సంఘంసభ్యులు వేములవాడలో చల్మెడను కలిసి మద్దతు తెలిపారు. సర్పంచ్ బాలరాజు, మాజీసర్పంచ్ ఆనంద్, ఎండీ రఫీ, పాల్గొన్నారు.

సమన్వయంతో పనిచేయాలి



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మేడిపల్లి సత్యం

మల్యాల: మండలకేంద్రానికి చెందిన యువకులు గురువారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. చొప్పదండి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి మేడిపల్లి సత్యం వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రానున్న ఎన్నికల్లో పార్టీ గెలుపుకోసం కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పనిచేసి కాంగ్రెస్ గెలుపు కోసం కృషిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్సీసెల్ మండలాధ్యక్షుడు శనిగరపు తిరుపతి, మాజీ సర్పంచ్ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మారంపల్లి గంగాధర్, యూత్ అధ్యక్షుడు నేరెళ్ల సతీశ్, నలువాల సంజీవ్, మ్యాక సాయి, నక్క అనిల్, మారుతి, తదితరులు పాల్గొన్నారు.

ఇంటింటా కాంగ్రెస్ నాయకుల ప్రచారం



రాయికల్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



కోరుట్ల : ఇంటింటా ప్రచారం చేస్తున్న నాయకులు



పెగడపల్లి: లింగాపూర్‌లో..

రాయికల్ : రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా జీవన్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ గురువారం కాంగ్రెస్ నాయకులు పట్టణంలోని ఇందిరమ్మకాలనీలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజలకు పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలను వివరించారు. కార్యక్రమంలో నాయకులు పట్టణ అధ్యక్షుడు మ్యాకల రమేశ్, నాయకులు బాపురపు నర్సయ్య, బత్తిని భూమయ్య, ఎద్దండి భూమారెడ్డి, మున్ను, షాకీర్, తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల: పట్టణంలోని రెండోవార్డులో కాంగ్రెస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కోరుట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి జువ్వాడి నర్సింగరావును గెలిపిస్తే పట్టణం అభివృద్ధి చెందుతుందన్నారు. కాంగ్రెస్ ప్రకటించిన ఆరు గ్యారంటీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు, కౌన్సిలర్ తిరుమల గంగాధర్ గౌడ్, ఉపాధ్యక్షుడు ఎంఏ నయీం, నాయకులు ముస్సిత్ , మేకల నర్సయ్య, నసీర్, అయాజ్, కబీర్, అమన్, అతిక్, వాజిద్, శారు, బారి, ఫాజిల్, రేయన్, తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని దుంపేటలో కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆది శ్రీనివాస్‌కు మద్దతుగా నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను ప్రజలకు వివరించారు. ఆది శ్రీనివాస్‌కు మద్దతు పలకాలని కోరారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండీ అజీమ్, నాయకులు అల్లూరి దేవారెడ్డి, ఆకుల సంతోష్, కల్లెడ గంగాధర్, నరేశ్‌చారి, తలారి మోహన్, లింగంగౌడ్, శ్రీహరి, తదితరులు పాల్గొన్నారు.

పెగడపల్లి: కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ కటారి చంద్రశేఖర్ రావు పేర్కొన్నారు. మండలంలోని లింగాపూర్, బతికపల్లి గ్రామాల్లో ధర్మపురి కాంగ్రెస్ అభ్యర్థి లక్ష్మణ్‌కుమార్‌కు మద్దతుగా గురువారం కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రచారం నిర్వహించారు. లక్ష్మణ్‌కుమార్‌కు అవకాశమిచ్చి ఎమ్మెల్యేగా గెలిపించాలని ఆయన కోరారు. కాంగ్రెస్ మండల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

మేడిపల్లి: మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ఆది శ్రీనివాస్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలపై ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రమేశ్ రెడ్డి, సాయిని గంగారెడ్డి, చేపూరి నాగరాజు, జలందర్, నర్సరెడ్డి, దాసిరి శంకర్, మ్యాదరి లాజర్, లక్ష్మణ్, గంగాధర్, లక్ష్మీ నర్సయ్య, తదితరులు, పాల్గొన్నారు.

అవకాశమివ్వండి.. అభివృద్ధి చేస్తా



మట్లాడుతున్న భోగ శ్రావణి

రాయికల్: బీసీ బిడ్డగా ఒక్కసారి అవకాశం ఇస్తే అభివృద్ధి చేస్తానని బీజేపీ అభ్యర్థి భోగ శ్రావణి అన్నారు. గురువారం రాత్రి పట్టణంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నియోజకవర్గంలో మహిళగా మొదటిసారిగా పోటీచేస్తున్నానని, అవకాశం ఇస్తే మరింతగా అభివృద్ధి చేస్తానన్నారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్ అభ్యర్థుల మాటలు నమ్మి ప్రజలెవరూ మోసపోవద్దన్నారు. కమలం గుర్తుకు ఓటువేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ధర్మపురి, మాజీ సర్పంచ్ రాజరెడ్డి, భాగ్యలక్ష్మి, శ్రీకాంత్ రెడ్డి, ఆశన్న, విఠల్ తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాలరూరల్: ఆడబిడ్డగా శాసనసభ ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించి ఆశీర్వదించాలని జగిత్యాల బీజేపీ అభ్యర్థి భోగ శ్రావణి అన్నారు. మండలంలోని సంగంపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రజల సంక్షేమానికి ప్రధాని మోదీ దేశాభివృద్ధి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. కార్యక్రమంలో నాయకులు నలువాల తిరుపతి, బొడ్డు గంగారాం, దశరథ రెడ్డి, రమేశ్, గంగరాజం, కళావతి, రాజేశ్వరి, సత్యనారాయణ, అంజిరెడ్డి, గోపి, మహేశ్ , తదితరులు పాల్గొన్నారు.